క్లుప్తంగా

గోదావరిపై రాకపోకలకు మరబోట్లు



బొబ్బిల్లంక - ములకల్లంక మధ్య రాకపోకలకు ఏర్పాటు చేసిన మరబోట్లు

సీతానగరం: గోదావరి వరద ఉధృతితో బొబ్బిల్లంక, ములకల్లంక గ్రామాల మధ్య రోడ్డు మార్గం నీటి మునిగి, రాకపోకలకు అంతరాయం కలిగింది. దీంతో ఎమ్మెల్యే జక్కంపూడి రాజా సంబంధిత అధికారుల దృష్టికి సమస్యను తీసుకువెళ్లి వారితో చర్చించి, ముందస్తుగానే గోదావరిపై రాకపోకల కోసం ప్రభుత్వం సహకారంతో మర బోట్లు ఏర్పాటు చేశారు.

వైఎస్సార్ సీపీ నాయకుడు మల్లిన చౌదరి శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ బొబ్బిల్లంక, ములకల్లంక గ్రామాల మధ్య బ్రిడ్జి పనులు జరుగుతున్నాయని, అవి పూర్తయితే వరద సమయంలోనూ ఇబ్బంది ఉండదన్నారు. గతంలో వరద బాగా ఎక్కువైనప్పుడు మరబోట్లు ఏర్పాటు చేసేవారని, ఈ ఏడాది వరద ప్రారంభంలోనే ఎమ్మెల్యే జక్కంపూడి రాజా వాటిని ఏర్పాటు చేయించారని అన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే సీఎం జగన్ లక్ష్యం

- ఎమ్మెల్యే జక్కంపూడి రాజా
- చినకొండేపూడిలో గడప గడపకూ.



చినకొండేపూడిలో మహిళలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జక్కంపూడి రాజా

సీతానగరం: రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే జక్కంపూడి రాజా అన్నారు. శుక్రవారం చినకొండేపూడిలో ఆరోరోజు గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జక్కంపూడి రాజా ప్రతి ఇంటికీ వెళ్లి, వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అందజేసిన లబ్ధిని వివరించారు. వారి సమస్యలను తెలుసుకున్నారు. రాజా మాట్లాడుతూ కుల, మతాలకు, పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్న నాయకుడు జగన్ అన్నారు. రాష్ట్రంలో నూతన పరిపాలన వ్యవస్థకు శ్రీకారం చుట్టి, అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి తలుపు తట్టి మరీ పథకాలు అందజేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గుర్రాల జ్యోత్స్న, వైస్ ఎంపీపీ 2 సత్యం మదనబాబు, పార్టీ మండల కన్వీనర్ ఘంటా శ్రీనివాస్, కో కన్వీనర్ కరుటూరి శ్రీహరిబాబు, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు పెదపాటి డాక్టర్‌బాబు, పీఏసీఎస్ చైర్‌పర్సన్ పోలినాటి రామచంద్రరావు, సర్పంచ్ చెరుకూరి శ్రీనివాస్, ఉప సర్పంచ్ సత్తిపండురాజు, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు కోండ్రపు ముత్యాలు, పార్టీ నాయకులు ముదునూరి రామకృష్ణంరాజు, సూరపరెడ్డి వెంకటేశ్వరావు, కోసూరి నాగరాజు, చిడిపి బంగారయ్య, మేడిశెట్టి చిన్నికృష్ణ, యర్రంశెట్టి బాబులు, ఎల్ఐసీ రాజు, చిరువూరి మణిరాజు, చిట్టి సురేష్, ముదునూరి ప్రసాదరాజు, గెద్దం పోశియ్య పాల్గొన్నారు

కనకదుర్గమ్మకు ప్రత్యేక పూజలు



ప్రత్యేక అలంకరణలో గోకవరం దేవీచౌక్ కనకదుర్గమ్మ

గోకవరం: గ్రామంలోని దేవీచౌక్ ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణమాసం సందర్భంగా పండితులు కనకదుర్గమ్మను వెండి, బంగారు ఆభరణాలు, పూలతో సుందరంగా అలంకరించారు. ఉదయం నుంచి ఆలయ అర్చకులు వల్లూరి శ్రీనివాస్‌శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

నేత్రదానం



వెలగల రామకృష్ణారెడ్డి

అనపర్తి: రాయవరం మండలం మాచవరం గ్రామానికి చెందిన వెలగల రామకృష్ణారెడ్డి నేత్రదానంతో మరో ఇద్దరికి కంటి చూపును ప్రసాదించారు. వివరాల్లోకి వెళితే వృద్ధాప్యం కారణంగా రామకృష్ణారెడ్డి శుక్రవారం ఉదయం మరణించారు. దీంతో కుటుంబ సభ్యులు ఆయన నేత్రాలను దానం చేయాలని నిశ్చయించుకున్నారు. ఈ విషయాన్ని అనపర్తి శ్రీ తేతలి రామిరెడ్డి మంగాయమ్మ చారిటీస్ ఆధ్వర్యంలో రాజమహేంద్రవరంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ రాధాకృష్ణ ఐ-బ్యాంక్‌కు తెలియజేశారు. ఐ-బ్యాంక్ సిబ్బంది వచ్చి రామకృష్ణారెడ్డి కార్నియాలను సేకరించారు. ఈ సందర్భంగా చారిటీస్ కార్యదర్శి తేతలి నారాయణరెడ్డి మాట్లాడుతూ నేత్రదానం చేయాలనుకున్న వారు శ్రీ రాధాకృష్ణ ఐ-బ్యాంక్, ఫోన్ నంబర్ 95224 55999లో సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

వృద్ధాప్య పింఛనే ఆధారం

పింఛన్లకు వందనం

రాజానగరం: స్థానిక అగ్రహారంలో నివాసం ఉంటున్న 80 ఏళ్ల అబీమున్నీషాకు నలుగురు కొడుకులు. వివిధ కారణాలతో వారందరూ చనిపోయారు. కోడళ్లు ఉన్నాగానీ ఆమె ఒంటరిగా మిగిలింది. ఈ తరుణంలో ప్రభుత్వం ఇస్తున్న వృద్ధాప్య పింఛను ఆధారమైంది. వయసు పైబడిన ఆమెకు వృద్ధాప్య పింఛను అందిస్తూ, సీఎం జగన్ తన పెద్ద కొడుకుగా మారాడని ఆమె చెబుతోంది. ప్రతినెలా క్రమం తప్పకుండా మున్నీషాకు పింఛను అందించడంలో వలంటీర్ ప్రసాద్ చూపుతున్న శ్రద్ధ పలువురి ప్రశంసలు అందుకుంటోంది. నవరత్నాలు పథకాలను సకాలంలో అర్హులైన వారికి అందజేయడానికి వలంటీర్లు కృషి చేస్తున్నారు.



అబీమున్నీషాకు పింఛను అందజేస్తున్న ప్రసాద్

నేటి నుంచి పెడపర్తిలో గడప గడపకూ మన ప్రభుత్వం

అనపర్తి: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం ఈ నెల 22, 23 తేదీల్లో మండలంలోని పెడపర్తిలో నిర్వహిస్తున్నట్లు పార్టీ మండల కన్వీనర్ సత్తి రామకృష్ణారెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమం శనివారం మధ్యాహ్నం 2.30 నుంచి ప్రారంభమవుతుందని చెప్పారు. గ్రామాల్లో సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడంలో భాగంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో గ్రామ వలంటీర్లు, సచివాలయ సిబ్బంది, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని రామకృష్ణారెడ్డి కోరారు.

జాతరకు రాట ముహూర్తం

ఆల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్): 16వ డివిజన్ బాలాజీపేట ఆదర్శనగర్‌లో ప్రముఖ న్యాయవాది, వైఎస్సార్ సీపీ నాయకుడు గొందేశి శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో కన్నమాంబ పేరంటాలమ్మ జాతరకు శుక్రవారం రాటముహూర్తం ఘనంగా నిర్వహించారు. ఉత్సవ కమిటీ నేతృత్వంలో ప్రత్యేక పూజలు జరిపారు. ఈనెల 25వ తేదీన కన్నమాంబ పేరంటామ్మ జాతర చేస్తారు.

లాంచీ నిలిపివేత

సీతానగరం: గోదావరి ఉధృతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో పురుషోత్తపట్నం - పోలవరం మధ్య తిరిగే ఫెర్రీ లాంచీని నిలిపివేశారు. ఈ సందర్భంగా ఎస్సై కె.చిరంజీవి మాట్లాడుతూ పెరుగుతున్న గోదావరి వరదను దృష్టిలో ఉంచుకుని ముందస్తు జాగ్రత్త చర్యలలో భాగంగా లాంచీ రాకపోకలు ఆపివేశామన్నారు. గోదావరిని ఆనుకుని ఉన్న ఆలయాల్లో పూజలు చేసుకునే భక్తులు నది వద్దకు వెళ్లవద్దని సూచించారు. గోదావరిలో స్నానాలు, పశువులను దింపడం చేయకూడదన్నారు.

457 మందికి వైద్య సేవలు

సీతానగరం: మండలంలోని రాపాకలో శుక్రవారం నిర్వహించిన ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో సీతానగరం పీహెచ్‌సీ డాక్టర్ ఎస్.రాజు 457 మందికి వైద్యసేవలు అందించారు. అవసరమైన పరీక్షలు చేసి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఇళ్లకు వెళ్లి మంచంపై ఉన్న రోగులకు వైద్యసేవలు అందించారు. అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి పిల్లలకు ఆరోగ్య పరీక్షలు జరిపారు. పీహెచ్‌సీ సూపర్‌వైజర్ సుధాకర్, ఎంఎల్‌హెచ్‌పీ చిన్నారి, ఏఎన్ఎం రోజా ఆశావర్కర్లు లక్ష్మి, సాయి, కుమారి, లక్ష్మి కుమారి పాల్గొన్నారు.

వీఆర్వోల సంఘ కార్యవర్గం

అనపర్తి: అనపర్తి మండల గ్రామ రెవెన్యూ అధికారుల ప్రత్యేక సమావేశం స్థానిక గ్రామ సచివాలయం-4లో శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సంఘం గౌరవ అధ్యక్షుడిగా పలివెల వెంకటేశ్వరరావు, అధ్యక్షుడిగా గన్నాడ శ్రీనివాస్, కార్యదర్శి పి.ఉపేంద్రకుమార్, కోశాధికారి సీహెచ్ బాపిరాజు, సంయుక్త కార్యదర్శి ఎ.రూపాదేవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

గ్రామాల అభివృద్ధికి కృషి

- ఎమ్మెల్యే డాక్టర్ సూర్యనారాయణరెడ్డి
- అనపర్తిలోని పలు ప్రాంతాల్లో నిర్మించిన సీసీ రోడ్లను పరిశీలించిన ఎమ్మెల్యే

అనపర్తి: గ్రామాల సర్వతోముఖాభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి అన్నారు. స్థానిక గ్రామ సచివాలయం-2 పరిధిలో గల ఇందిరానగర్, ఎన్‌టీఆర్ కాలనీ, మార్కండేయపురం, సునందనపేట, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ప్రాంతాల్లో రూ.1.62 కోట్ల వ్యయంతో చేపట్టిన 39 సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. దీనిలో భాగంగా ఇంటింటికీ తాగునీటి సదుపాయం, సీసీ రోడ్డు, డ్రైన్ల ఏర్పాటు ద్వారా ఆయా ప్రాంతాల్లో దశాబ్దాలుగా పరిష్కారం కాని సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్నట్లు చెప్పారు. ఇందిరానగర్‌లో 15 రోడ్లు సీసీ రోడ్లుగా అభివృద్ధి చేయడంపై ఆప్రాంత వాసులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తూ రోడ్ల పరిశీలనకు వచ్చిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు. వైస్ ఎంపీపీ కర్రి దాసు, ఎంపీటీసీ సభ్యులు బండారు శ్రీనివాసరావు, కొండేటి భీమేష్, ఏడుకొండలు, వార్డు సభ్యురాలు కాకి సూర్యకుమారి, పార్టీ నాయకులు కొవ్వూరి సత్యనారాయణరెడ్డి, నల్లమిల్లి మురళీ మోహన బాలకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

వీఆర్ఏల దీక్ష

గోకవరం: తమ డిమాండ్లు నెరవేర్చాలని కోరుతూ స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో శుక్రవారం వీఆర్ఏలు దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వీఆర్ఏ సంఘ నాయకులు మాట్లాడుతూ వీఆర్ఏలకు పే స్కేలు అమలు చేయాలని, అర్హులకు వీఆర్వోలుగా పదోన్నతులు కల్పించాలన్నారు.

పొలంబడి

మధురపూడి: పొలంబడి కార్యక్రమం ద్వారా సాగులో పెట్టుబడి తగ్గి, అధిక దిగుబడులు సాధించే అవకాశం ఉంటుందని జిల్లా వ్యవసాయాధికారి మాధవరావు అన్నారు. కోరుకొండ మండలం మునగాలలో శుక్రవారం పొలంబడి నిర్వహించారు. విత్తు నుంచి కోతలు వరకూ రైతాంగానికి అవగాహన కల్పించారు. మునగాల ఆర్‌బీకే చైర్మన్ గిద్దా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

విశ్వరూపం మహాసభపై ప్రచారం

రంగంపేట: ఎస్సీ వర్గీకరణ కోసం ఆగస్టు రెండో వారంలో హైదరాబాద్‌లో నిర్వహించే విశ్వరూపం మహాసభకు మాదిగలంతా తరలిరావాలని ఎమ్మార్పీఎస్ అనపర్తి నియోజకవర్గం ఇన్‌చార్జ్ రవికుమార్ పిలుపు నిచ్చారు. గురువారం రాత్రి మండలంలోని ఈలకొలను, ఎస్టీరాజాపురం గ్రామాల్లో ఆయన పర్యటించి మహాసభపై ప్రచారం నిర్వహించి, రావాలని మాదిగలకు విజ్ఞప్తి చేశారు. సీనియర్ ఎమ్మార్పీఎస్ నాయకుడు గోవిందరాజు, యువజన నాయకుడు డాన్ సూరి, ఎంఈఎఫ్ నాయకుడు చిట్టిరాజు పాల్గొన్నారు.

ఉత్తమ సేవలందించేందుకే

జగనన్న సురక్ష



బిక్కవోలు ధ్రువపత్రాలు అందుకున్న లబ్ధిదారులు



గోకవరంలో లబ్ధిదారులకు సర్టిఫికెట్లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ శ్రీవల్లి, జెడ్పీటీసీ సభ్యుడు దాసరి శ్రీరంగ



నాగంపల్లిలో పత్రాలు అందజేస్తున్న సర్పంచ్ వీరచంద్రం, సత్య అనురాధ

బిక్కవోలు: ప్రజలకు మరింత ఉత్తమమైన సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తోందని ఏఎంసీ మాజీ చైర్మన్ జంగా వీర వెంకట సుబ్బారెడ్డి అన్నారు. శుక్రవారం బిక్కవోలు సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలను తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని అన్నారు. వలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ సేవలు మరింత అందుబాటులోకి రావడానికి జగనన్న సురక్ష కార్యక్రమం ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సరెళ్ల సుమలత, వైస్ ఎంపీపీ బుద్దాల కన్నారావు, వైఎస్సార్ సీపీ నియోజకవర్గం ప్రచార కమిటీ అధ్యక్షుడు రొంగల అప్పాజీ, ఎంపీడీవో జెఏర్ఘూన్సీ, డీటీ కృష్ణ, పంచాయతీ కార్యదర్శి కర్రి సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

గోకవరంలో జగనన్న సురక్ష

గోకవరం: స్థానిక గ్రామ సచివాలయం వద్ద శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని లబ్ధిదారులకు ఎంపీపీ సుంకర శ్రీవల్లి, జెడ్పీటీసీ దాసరి శ్రీరంగ, సచివాలయ మండల కన్వీనర్ దాసరి రమేష్ పలు రకాల సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కొమరం శ్రావణి, వైఎస్సార్ సీపీ నాయకులు సుంకర వీరబాబు, ఎస్సీసెల్ రాష్ట్ర కార్యదర్శి వరసాల ప్రసాద్, టౌన్ కన్వీనర్ చింతల అనిల్ కుమార్, నరాలశెట్టి నర్సయ్య, తోలేటి రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ధ్రువీకరణ పత్రాల పంపిణీ

మధురపూడి: కోరుకొండ మండలంలోని బూరుగుపూడి, దోసకాయలపల్లి సచివాలయాల ఆవరణలో శుక్రవారం జగనన్న సురక్ష గ్రామసభలు జరిగాయి. ఈ సందర్భంగా వ్యవసాయ సలహా మండలి కోరుకొండ మండల చైర్మన్ క్రొవ్విడి సర్రాజు మాట్లాడుతూ అర్హులందరికీ పథకాలు అందాలన్న ఉద్దేశంతోనే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సీఎం జగన్ రూపొందించారన్నారు. దోసకాయలపల్లిలో జెడ్పీటీసీ కర్రి నాగేశ్వరరావు మాట్లాడుతూ దోసకాయలపల్లి, బూరుగుపూడి గ్రామాల్లో 3,262 మందికి సర్టిఫికెట్లు అందజేసినట్టు తెలిపారు. ఏఎంసీ చైర్మన్ నక్కా రాంబాబు, వ్యవసాయ సలహామండలి జిల్లా కమిటీ సభ్యుడు కంటే వినయ్‌తేజ, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ అడపా కనకరాజు, కోకన్వీనర్ గణేశుల నాగేశ్వరరావు, సర్పంచుల సమాఖ్య మండలాధ్యక్షుడు కడియాల పాపారావు ఎంపీడీఓ నరేష్‌కుమార్, తహసీల్దార్ పాపారావు, సెక్రటరీలు తాతపూడి జాకబ్‌రాజు, బత్తుల సురేష్‌బాబు పాల్గొన్నారు.

సీతానగరం: రఘుదేవపురం3లో ఎంపీడీవో కె.రమేష్, నాగంపల్లిలో తహసీల్దార్ ఎస్.సత్యనారాయణ రాజు ఆధ్వర్యంలో శుక్రవారం జగనన్న సురక్ష గ్రామసభలు నిర్వహించారు. పలువురికి ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ గుర్రాల జ్యోత్స్న, వైస్ ఎంపీపీ2 సత్యం మదన్ బాబు, మండల కన్వీనర్ ఘంటా శ్రీనివాస్, కోకన్వీనర్ కరుటూరి శ్రీహరిబాబు, సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు పెదపాటి డాక్టర్‌బాబు, సర్పంచ్‌లు దోసపాటి వీరచంద్రం, గోపిశెట్టి సత్య అనురాధ, ఇందుగుమిల్లి చంద్రలీల, ఎంపీటీసీలు బిడిసే లక్ష్మి, యలమాటి శిరీష, పంతుల వెంకట రమణ, గెద్దాడ త్రిమూర్తులు, గోపిశెట్టి అచ్చారావు, దాసరి బాబి పాల్గొన్నారు